

# శ్రీవిద్యా ఖడ్గమాల



నవమ మాలామంత్ర సాధన వలన సర్వవశ్యసిద్ధి ప్రాప్తించును. ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| శరీరమర్థ ప్రాణాంశ్చ నివేద్య నిజభృత్యవత్ |
తవ భక్తాన్ నిషేవంతే వశీభూతా నృపాదయః ||

ఈ మాలా మంత్ర సాధకులకు రాజాది సర్వజనులు వశీభూతులు అగుదురు. వారు తమ ధన, మన, ప్రాణాలను అర్పించి సేవకులవలే సేవ చేయుదురు.

దశమ మాలామంత్ర సాధన వలన సర్వాకర్షణసిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది. విధముగా ఉన్నది.

శ్లో|| లోహప్రకార సంగుప్తా నిగడైర్యంత్రితా అపి |
త్వద్భక్తైః కృష్యమాణాశ్చ సమాయాంత్యేవ యోషితః ||

దుర్భేధ్యమైన, కంటకమయమైన లోహపంజరములతో నియంత్రించి ఉంచిననూ దేవతలు నీ భక్తుల ద్వారా ఆకర్షింపబడి (వారి వద్దకు చేరును) వారిని అనుగ్రహించును.
ఏకాదశ మాలామంత్ర సాధన వలన సర్వసమ్మోహన ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| అంబికే తవ భక్తానామవలోకన మాత్రతః |
కృత్యాకృత్య విమూఢాః స్యుర్నరా నార్యో నృపాదయః ||



# శ్రీవిద్యా ఖడ్గమాల



హే అంబికే! నీ భక్తుల యొక్క వీక్షణమాత్రమున స్త్రీలు, పురుషులు, రాజులు కృత్యాకృత్యముల యందు విమూఢులగు చున్నారు.

ద్వాదశ మాలామంత్ర సాధన వలన సర్వస్థంభనత్వం ప్రాప్తించును. ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| దేవి త్వద్ భక్తమాలోక్య శరీరేంద్రియ చేతసాం |
స్తంభనాద్ వైరిణః స్తబ్ధాః స్వస్వ కార్యపరాఙ్ముఖాః ||

ఓ దేవీ! నీ భక్తులను చూచుటవలన శతృవుల యొక్క ఇంద్రియములు, వాక్, మనస్సు స్తంభించి వారు సంకల్పించు కార్యములందు విముఖులగుదురు.

త్రయోదశ మాలామంత్ర సాధన వలన ధర్మార్థకామ మోక్షములు ప్రాప్తించును. ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| ధర్మశ్చార్థశ్చ కామశ్చ మోక్షశ్చేతి చతుష్టమమ్ |
తవ భక్తః స్వభక్తేభ్యః ప్రయచ్ఛత్యప్రయాసతః ||

ఓ మహేశ్వరీ! సాధకులగు నీ భక్తులకు ధర్మార్థకామ మోక్షములను చతుర్విధ పురుషార్థములు సహజసంపదగా భాసిల్లును.

KVL Narasimha Rao
follow us in fb: Disciples of Devipuram Guruji & Sri Amritananda Natha Srividya



# శ్రీవిద్యా ఖడ్గమాల



తృతీయ మాలామంత్ర సాధన వలన అంజన సిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| సిద్ధాంజనం సమాసాధ్య తేనాంజనిత లోచనః |
నిధిం పశ్యంతి సర్వత్ర భక్తస్తేన సమృద్ధిమాన్ ||

అనగా సాధకుడు ఈ మాలామంత్రము వలన ప్రాప్తించిన అంజనమును (కాటుకను) నేత్రములయందుంచుట వలన గుప్తమైన నిధుల దర్శనమందు కృతార్థుడై వైభవోపేతుడు అగును.

చతుర్థమాలామంత్ర సాధన వలన బిలసిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| బిలద్వార మపావృత్య పాతాళ తలయోగినః |
వీక్ష్యతేభ్యో లబ్ధసిద్ధ స్తవ భక్తః సుఖీభవేత్ ||

అనగా సాధకునకు అనుగ్రహింపబడిన ఈ బిలసిద్ధివలన మారుమూల గుహలలోనూ, పాతాళలోకమునందు గల యోగుల, మహాఋషుల దర్శన భాగ్యమువలన భక్తిసిద్ధి కల్గి సుఖవంతుడగును.

పంచమ మాలామంత్ర సాధన పలన వాక్ సిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| వాక్ సిద్ధిధ్వివిధా ప్రోక్తా శాపానుగ్రహకారిణీ |
మహాకవిత్వ రూపాచ భక్త స్తేన ద్వయాస్పదః ||

వాక్ సిద్ధి రెండు విధములుగా చెప్పబడినది, **1.** శాపానుగ్రహము కటాక్షించుట, **2.** మహాకవిత్వప్రాప్తి (శాప్ దేనేవాలీ, కృపాకర్ణేవాలీ). సాధకునకు అనుగ్రహింపబడిన వాక్సిద్ధి వలన పై రెండు విధముల సిద్ధులు పొందగలరు.

KVL Narasimha Rao
**follow us in fb: Disciples of Devipuram Guruji & Sri Amritananda Natha Srividya**



# శ్రీవిద్యా ఖడ్గమాల



షష్ఠ మాలా మంత్ర సాధన వలన దేహశుద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| తథా సిద్ధ్యతీ తే భక్తో యచ్ఛరీరస్య పార్వతీ |
తప్త కాంచన గౌరస్య కదాపి క్వాపి నక్షయః ||

ఓ పార్వతీ! ఈ మాలా మంత్ర సాధకులు క్షయముకాని ఉదయభానుని సరియగు (బంగారు వర్ణముతో కూడిన గౌరవర్ణ) దేహకాంతితో విరాజిల్లుదురు.

సప్తమాలామంత్ర సాధన వలన దేహశుద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| త్వద్భక్త హస్త స్పర్శేన లోహోప్యష్ట విధః శివే |
కాంచనీ భావమాప్నోతి యథాస్యాచ్ఛివతుల్యతా ||

ఈ మాలా మంత్ర సాధకులు శివతుల్యు లగుదురు, సాధకుని హస్తస్పర్శ మాత్రముననే అష్టవిధ లోహములు సువర్ణముగా మారును.

అష్టమ మాలామంత్ర సాధన వలన అణిమాద్యష్ట సిద్ధులు ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| ఏష్టాణుత్వ మహత్వాధాః స్వేచ్ఛామాత్ర ప్రకల్పితాః |
తవ భక్త శరీరాణాం తే స్యుః నైసర్గికగుణాః ||

అణిమా, గరిమా, మహిమాది అష్టసిద్ధులు శ్రీమాత యొక్క ఇచ్ఛామాత్రముననే ఉత్పన్నమగును. ఈ సిద్ధులు భక్తుల శరీరములందు సహజ గుణములుగా విరాజిల్లును.

KVL Narasimha Rao

follow us in fb: Disciples of Devipuram Guruji & Sri Amritananda Natha Srividya



# శ్రీవిద్యా ఖడ్గమాల



ఈ ఖడ్గమాలా పారాయణమువల్ల శ్రీవిద్య యందలి పదునైదు విధములైన విగ్రహములు, వానికి సారూప్యమైన ఈశ్వరతత్వసమష్టి ఆరాధన సహజముగానే ప్రాప్తించును. ఈ శ్రీవిద్యయందలి విగ్రహముల వివరణ క్రింది విధముగా యున్నది.

**1.** కామేశ్వరీ లలితా, శివ కామేశ్వర,
**2.** ఏకలా లలితా, ఏకవీర కామేశ్వర,
**3.** ఈశ్వరీ లలితా, ఈశ్వర కామేశ్వర,
**4.** లలితా లలితా, లలిత కామేశ్వర,
**5.** హృల్లేఖా లలితా, హృదయ కామేశ్వర,
**6.** హలినీ లలితా, హలిక కామేశ్వర,
**7.** సరస్వతీ లలితా, సర్వజ్ఞ కామేశ్వర,
**8.** కమలా లలితా, కాలమర్ధన కామేశ్వర,
**9.** హరివల్లభా లలితా, హరనాథ కామేశ్వర,
**10.** లక్ష్మీ లలితా, లలజ్జిహ్వ కామేశ్వర,
**11.** హిరణ్యా లలితా, హృదయేశ్వర కామేశ్వర,
**12.** సకలజననీ లలితా, సకలేశ్వర కామేశ్వర,
**13.** కామకోటి లలితా కరుణాకర కామేశ్వర,
**14.** లీలావతీ లలితా, లావణ్య నాయక కామేశ్వర,
**15.** హరేశ్వరీ లలితా, హిరణ్యబాహు కామేశ్వర,

ఈ ఖడ్గమాలామంత్రములు విశేషమహత్వము గల్గినవి. ఉపాసకులు తమ నిత్యదేవతారాధనయందు అసమర్ధత సంభవించిననూ వారు కేవలము ఖడ్గమాలా పారాయణ మాత్రముననే పూర్ణపూజా ఫలము నొందెదరు. సమయము అనుకూలించినపుడు పూజతో బాటుగా ఖడ్గమాలా పారాయణ చేయవచ్చును. నిస్సందేహముగా విధివిధానముగా



# శ్రీవిద్యా ఖడ్గమాల



ఖడ్గమాలా పారాయణ గావించిన ఉపాసకులకు పూర్ణపూజాఫలమునొందెడి అధికారము లభించును. దశమహావిద్యలయందలి శ్రీవిద్య ఉపాసకులకు ఖడ్గమాలా విశేషరూపమున ప్రచలన్ పొందుచున్నారు. దక్షిణ భారత దేశము నందలి శ్రీవిద్యా ఉపాసకులకు ఈ ఖడ్గమాలా చాలా ప్రియమైనది. సహజముగా అనుష్ఠానమును ఈ ఖడ్గమాల సుసంపన్నం చేయును. ఇంత మహత్వమైన ఖడ్గమాలా జ్ఞానమును ప్రతి యొక్క సాధకుడు తెలిసికొనుట అవశ్యము.

ఖడ్గమాల పంచ అంగములను కల్గింయును. అవి

**1.** సంబుధ్యంత
**2.** నమోంత,
**3.** స్వాహాంత,
**4.** తర్పణాంత,
మరియు **5.** జయాంతమాలలు.

**1.** సంబుధ్యంత మాల యొక్క (ప్రతియొక) మంత్రము సంబోధనను కల్గి యుండును.

**2.** నమోంత మాలయొక్క ప్రతియొక్క మంత్రము చివర 'నమః' అను పదమును కల్గియుండును.

**3.** స్వాహాంత మాలయొక్క ప్రతియొక్క మంత్రము చివర 'స్వాహా' అనుపదమును కల్గియుండును.

**4.** తర్పణాంత మాలయొక్క ప్రతియొక్క మంత్రము చివర 'తర్పయామి' అనుపదమును కల్గియుండును.

**5.** జయంత మాలయొక్క ప్రతియొక మంత్రము చివర 'జయజయ' అనుపదమును కల్గియుండును.



# శ్రీవిద్యా ఖడ్గమాల



చతుర్ధశ మాలామంత్ర సాధన వలన నిత్యానందసిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| అలౌకికం లౌకికంచ చేత్యానంద ద్వితయం సదా |
సులభం పరమేశాని! త్వత్పాదౌ భజతాం నృణామ్ ||

ఓ పరమేశ్వరీ! ఆనందము లౌకికము, అలౌకికమని రెండు విధములు. నీ పాదపద్మములయందు భక్తి కలిగిన వానికి ఈ రెండు విధముల ఆనందములు సర్వదా సులభసాధ్యము.

పంచదశ మాలామంత్ర సాధన వలన భోగ, మోక్షసిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| యా భోగదాయినీ దేవీ జీవన్ముక్తి ప్రదా న సా |
మోక్షదాతు న భోగాయ లలితా తూభయప్రదా ||

భోగమునిచ్చే సాధనలు జీవన్ముక్తి యగు మోక్షమును ఈయజాలవు. మోక్షమునిచ్చే సాధనలు భోగమునీయవు కానీ భగవతి లలితామాత భోగమును మోక్షమును అనుగ్రహించును.

అష్టమ మాలామంత్ర సాధన వలన అణిమాద్యష్ట సిద్ధులు ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.



# శ్రీవిద్యా ఖడ్గమాల





# నిత్యదేవత అర్చనం

*KVL Narasimha Rao*

**follow us in fb: Disciples of Devipuram Guruji & Sri Amritananda Natha Srividya**



# శ్రీవిద్యా ఖడ్గమాల



## శ్రీవిద్యా ఖడ్గమాల

ఖడ్గమాల పదునైదు మాలా మంత్రముల సాధనకు సంబంధించిన మహాత్మ్యము, వినియోగము, ధ్యానము ఈ క్రింది విధమున స్పష్టతరమగును.

ప్రథమ మాలామంత్ర సాధన వలన ఖడ్గసిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| తాదృశం ఖడ్గమాప్నోతి యేన హస్తస్థితేనవై |
అష్టాదశ మహాద్వీప సామ్రాజ్యభోక్తా భవిష్యతి ||

అనగా సాధకునకు అనుగ్రహింపబడిన ఖడ్గసిద్ధివల్ల అష్టాదశ **(18)** మహాద్వీపములలో గల సామ్రాజ్య భోగములు సంప్రాప్తమగును.

ద్వితీయమాలామంత్ర సాధన వలన పాదుకాసిద్ధి ప్రాప్తించును, ఈ మాలా ధ్యానము క్రింది విధముగా ఉన్నది.

శ్లో|| తాదృశం పాదుకాయుగ్మమాప్నోతి తవభక్తిమాన్ |
యదాక్రమణ మాత్రేణ క్షణాత్ త్రిభువనక్రమః ||

అనగా సాధకునకు అనుగ్రహింపబడిన ఈ పాదుకా సిద్ధివల్ల సంప్రాప్తించిన పాదుకాయుగ్మ ధారణమాత్రముననే త్రిభువనములను (మూడు లోకాల్లోనూ క్షణకాలములో ప్రవేశించగలరు) సంకల్పమాత్రమున దర్శించగలరు.



# శ్రీవిద్యా ఖడ్గమాల



మరల ఈ ఐదు అంగములు ప్రతి ఒకటి మూడు ఉపాంగములుగా విభజింపబడినవి. అవి

**1.** శక్తికి సంబంధించినవి.

**2.** శివునకు సంబంధించినవి.

**3.** శక్తి-శివులకు (మిథున) సంబంధించినవి

ఈ విధమున మొత్తము పదునైదు మాలలుగా పొందుపరచబడినవి. దినమునకు ఒక పారాయణ చొప్పున పక్షమునందు మొత్తము పదునైదు పారాయణములు పూర్తి అగును.

ఉపాసకులు శుక్లపక్ష ప్రతిపత్ తిథియందు శక్తి సంబుధ్యంతమాలా పారాయణము చేయవలెను. ద్వితీయనాడు శక్తినమోంతమాలా, తృతీయనాడు శక్తి స్వాహాంతమాలా, చతుర్థినాడు శక్తితర్పణాంతమాలా, పంచమినాడు శక్తి జయంతమాలా జపించవలెను.

తరువాత శుక్ల షష్ఠియందు శివ సంబుధ్యంతమాలా, సప్తమినాడు శివ నమోంత మాలా, అష్టమినాడు శివస్వాహాంత మాలా, నవమినాడు శివతర్పణాంతమాలా, దశమినాడు శివజయాంతమాలా జపించవలెను.

తరువాత శుక్ల ఏకాదశియందు శక్తి - శివ (మిథున) సంబుధ్యంతమాలా, ద్వాదశినాడు మిథుననమోంతమాలా, త్రయోదశినాడు మిథునస్వాహాంతమాలా, చతుర్దశినాడున మిథునతర్పణాంతమాలా, పౌర్ణమినాడు మిథునజయాంతమాలా జపించవలెను.



# శ్రీవిద్యా ఖడ్గమాల



ఈ విధముగానే కృష్ణపక్షమునందు విలోమక్రమమున పారాయణ గావించవలెను.

అనగా కృష్ణపక్ష ప్రతిపత్ తిథియందు శక్తి - శివ (మిథున) జయాంతమాలా పారాయణముతో ప్రారంభించి, ద్వితీయనాడు మిథునతర్పణాంతమాలా, తృతీయనాడు మిథునస్వాహాంతమాలా, చతుర్థినాడు మిథుననమోంతమాలా, పంచమినాడు మిథునసంబుధ్యంతమాలా జపించవలెను.

తరువాత కృష్ణపక్ష షష్ఠియందు శివ జయంతమాలా, సప్తమినాడు శివ తర్పణాంతమాలా, అష్టమినాడు శివస్వాహాంతమాలా, నవమినాడు శివనమోంతమాలా, దశమినాడు శివసంబుధ్యంతమాలా జపించవలెను.

తరువాత కృష్ణపక్ష ఏకాదశియందు శక్తి జయంతమాలా, ద్వాదశినాడు శక్తి తర్పణాంతమాలా, త్రయోదశినాడు శక్తి స్వాహాంతమాలా, చతుర్దశినాడు శక్తినమోంతమాలా, అమావాస్యనాడు శక్తి సంబుధ్యంతమాలా జపించవలెను.

ఈ ప్రకారముగా రెండు పక్షములలో ఖడ్గమాల యొక్క పదునైదు అంగములను నియమిత రూపముగా ఉపాసన చేసిన సాధకుడు శ్రీవిద్యా లేదా పంచదశీ మంత్ర అనుష్టానమును ఒకమారు పూర్తి చేసినట్లగును. ఈ అనుష్ఠాన సమయమునందు సాధకుడు **34,729** అక్షరముల జపము జరుగును. ఈ క్రమము నిష్కామ అనుష్ఠానమునకు సంబంధించినది. సకామ అనుష్ఠానమునందు కొంత మార్పుతో సాధన **34,785** అక్షరములుగా నగును. ఈ విషయము ఆ మాలలయందే ప్రస్తావించబడినది.